https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 6

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం/ఫిబ్రవరి/8/2023

https://vijayamdaily.com






- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సవాల్ విసిరిన మంత్రి పువ్వాడ
- వైరాలో బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది
- ఉమ్మడి జిల్లాలో 10కి 10 స్థానాలు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తుంది.
- వైరా నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో
- సూచించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్






# నీకు దమ్ముందా..? రాజీనామా చెయ్

(వైరా/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

నీకు దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చెయ్ బహిష్కరిస్తే సింపతి నాటకం ఆడాలనే తపన వైరాలో బిఆర్ఎస్ ను గెలిపించుకునే బాధ్యత నాది రాజకీయాల్లో హత్యలు ఉండవుఆత్మహత్యలే ఉంటాయి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు...ఖమ్మం జిల్లా వైరా లోని వాసవి కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశం లో మంత్రి అజయ్ కుమార్ మాట్లాడుతూ నీకు దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చెయ్.బీఆర్ఎస్ పార్టీ నిన్ను బహిష్కరిస్తే సింపతి నాటకాలు ఆడాలని చూస్తున్నావు సీఎం కేసీఆర్ వదిలేయండి ఎవరి పాపనా వారు పోతారు అని చెప్పారు చర్యలు తీసుకునే ఎజెండా మాది కాదు కెసిఆర్ పిట్ట అరుపులకి పిల్ల ఊపుడికి భయపడే రకం కాదు కెసిఆర్ నీడ,చేయి వదిలిన వారు కాలగర్భంలో అనేకమంది కలిసిపోయారు మీ స్వార్థం కోసం మీరు తీసుకునే నిర్ణయాలు వ్యక్తుల మీద రుద్దుతున్నారు అలాంటి వ్యక్తులు రాజకీయంగా నాశనం అవుతున్నారు.బీఆర్ఎస్ జెండాను వదిలితే వారు బొందలను వారే తవ్వుకున్నట్లు అవుతుంది రాజకీయాల్లో హత్యలు ఉండవు ఆత్మహత్యలే ఉంటాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు

మిగతా 2లో..




## ఎమ్మెల్యే అనుచరుడు

# బెదిరింపులు

-దేవదాయశాఖ ఇన్ స్పెక్టర్ సమత ఆత్మహత్యయత్నం
-30 ట్యాబ్లెట్స్ మింగిన ఇన్ స్పెక్టర్
-వీడియోలో స్పష్టం చేసిన సమత
-ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స
-కేసు నమోదు చేసిన పోలీసులు
-ఇన్ స్పెక్టర్ వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ నేత బెల్లం వేణు





## అధికారి యంత్రాంగంలో జవాబుదారీతనంతో

# మెలగాలి

సమాచార హక్కు చట్టంపై ప్రజలకు సంపూర్ణ అవగాహణ ఉండాలి
సమీక్షలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్




ఖమ్మంప్రతినిధి, ఫిబ్రవరి, 07(విజయంన్యూస్)

సమాచార హక్కు చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన పెంపొందించాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డా. గుగులోత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 5 (1) 5 (2) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సెక్షన్ 4(1) బి సమాచారాన్ని తప్పనిసరిగా పొందుపరచాలని అన్నారు. సమాచార హక్కుచట్టం సెక్షన్ 6(1) ప్రకారం ప్రజలు

మిగతా 2లో..



# నీకు దమ్ముందా..? రాజీనామా చెయ్

(మొదటిపేజీ తరువాయి)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ పార్టీల చుట్టూ రాజకీయాలు నడుస్తాయని వ్యక్తుల మీద పార్టీలు ఆధారపడవని జిల్లాలో కూటమిగా కట్టిన వారే ఏ ఎన్నికలు అయిన విజయం సాధిస్తున్నారని వివరించారు.సీఎం కేసీఆర్ ఓటుకు నోటు మొదలుకొని అనేక కుట్రల నుంచి రాష్ట్రాన్ని కాపాడారన్నారు తెలంగాణ రాష్ట్రం కోసం గొంగళి పురుగును ముద్దాడుతా అన్న కేసీఆర్ గొంగళి పురుగు లాంటి నాయకులను కూడా తెలంగాణ కోసం అక్కున చేర్చుకున్నారన్నారు కెసిఆర్ నీడ, చేయి వదిలిన వారంతా కాలగర్భంలో కలిసిపోయారని చెప్పారు.వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ బోలా శంకరుడు అని ఆయన ఆత్మ కూడా అంతా బోలా అని చెప్పారు.నియోజకవర్గంలో అన్ని ఎన్నికలకు సంబంధించిన బీఫాంలు ఎమ్మెల్యేకి ఇచ్చామని ఆయన వివరించారు.అయితే అన్ని పదవుల్లో శ్రీనివాస రెడ్డి వర్గీయులకే ప్రాధాన్యత ఇచ్చారన్నారు.మార్క్ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ నుంచి సర్పంచ్ వరకు ఆయన మనుషులకే ఎమ్మెల్యే అవకాశం కల్పించరన్నారు. శ్రీనివాస రెడ్డికి ఎమ్మెల్యే రాముల నాయక్ చేసిన అన్యాయం ఏమిటని.ఎమ్మెల్యేగా రాములు నాయక్ ఉండగానే మరో వ్యక్తిని వైరా నియోజకవర్గంలో తన అభ్యర్థిగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు.డిసెంబర్ 31 వరకు ప్రభుత్వ పనులన్నీ బాగా కనిపించిన వ్యక్తులకు జనవరి ఒకటో తేదీ నాటికీ ఆ పనులు కనిపించడం లేదని స్పష్టం చేశారు.సీఎం కేసీఆర్ శ్రీనివాస రెడ్డి వెంటపెట్టుకొని ఆర్థికంగా ఆయనకు ఎంతో సాయం చేశారని వివరించారు.ఇంకా పది నెలలు ఎన్నికల కాలం ఉన్నప్పటికీ ఇప్పటికిప్పుడే బిఆర్ఎస్ లో వచ్చిన రాజకీయ మార్పులు ఏంటని ప్రశ్నించారు.రాజకీయాల్లో ఓపిక ఉండాలని, రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసిన వారు కూడా 2000 సంవత్సరం నుంచి ఓపికగా ఉన్నారని చెప్పారు.రాజకీయాలు హత్యలు ఉండవని ఆత్మహత్యలే ఉంటాయని వ్యాఖ్యానించారు.2024 ఎన్నికల్లో బుద్ధి జీవులైన కమ్యూనిస్టులు తో కలిసి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో సునామి సృష్టిస్తుందన్నారు.ఈ సునామీకి ఎవరు అడ్డు వచ్చినా గాలిలో కొట్టుకుపోవాల్సిందేనన్నారు. మీ స్వార్థం కోసం తీసుకున్న రాజకీయ నిర్ణయాలను వ్యక్తులపై రుద్దుతున్నారని అలాంటి వ్యక్తులు రాజకీయంగా సమాధి అవుతున్నారని అభిప్రాయపడ్డారు.బిఆర్ఎస్ జెండాను వదిలిన వారు వారి బొందను వారే తవ్వకున్నట్లు అవుతుందని చెప్పారు.నీకు దమ్ము ధైర్యం ఉంటే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయాలని శ్రీనివాస రెడ్డికి మంత్రి అజయ్ సవాల్ విసిరారు.పార్టీ బహిష్కరిస్తే సింపతి నాటకం ఆడాలని శ్రీనివాసరెడ్డి చూస్తున్నారని ఆయన ఆరోపించారు.కెసిఆర్ వదిలివేయండి ఎవరి పాపాన వారు పోతారని చెప్పారన్నారు చర్యలు తీసుకునే ఎజెండా మాది కాదని రాజకీయంగా బిఆర్ఎస్ ను విభేదిస్తే రాజీనామా చేయాలని హితువు పలికారు కెసిఆర్ కు ద్రోహం తలపెట్టాలనుకునేవారు పార్టీ నుంచి వెళ్లిపోవాలని స్పష్టం చేశారు.వైరా మున్సిపాలిటీలో అవిశ్వాసం పెట్టాలనేది తమ అభిమతం కాదన్నారు. వైరా మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీఆర్ఎస్ కక్కిన కూడే అన్నారు బీఆర్ఎస్ ను వ్యతిరేకించిన వారు ఎన్ని రోజులు పదవుల్లో కులుకుతారో కులాకాండంటూ చమత్కరించారు బీఆర్ఎస్ ను వ్యతిరేకించిన వారికి నైతిక విలువలు ఉంటే పార్టీ ద్వారా సంక్రమించిన పదవులకు వెంటనే రాజీనామా చేయాలన్నారు.వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీను గెలిపించే బాధ్యతను తాను స్వీకరిస్తానన్నారు.ఈ మాటే సీఎం కేసీఆర్ కు చెప్పానని వివరించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, వైరా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనుచరుడు బెదిరింపులు

**(ఖమ్మంరూరల్/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఎంపీపీ బెల్లం ఉమా భర్త, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు బెల్లం వేణుగోపాల్ వేదింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. ఆయన ఓ మహిళ అధికారిని బెదిరించాడు. మారెమ్మ దేవాలయ కమిటీ విషయంలో మహిళ అధికారికి ఫోన్ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు అధికారిణి పట్ల పురుషపదజాలంతో తిట్టడంతో అమమానంగా భావించిన మహిళా ప్రభుత్వ అధికారి 30 ట్యాబిలెట్లు వేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం ఖమ్మంలో చోటు చేసుకుంది. దీంతో స్థానిక ఉద్యోగులు 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో సమాచారం అందుకున్న త్రీటౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రభుత్వ అధికారితో మాట్లాడి వివరాలను తీసుకున్నారు. అనంతరం ఈ విషయంపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండంలోని మారెమ్మ తల్లి దేవాలయం కమిటీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, దేవదాయధర్మదాయశాఖ ఇన్ స్పెక్టర్ సమత కు ఫోన్ చేశారు. మొదటిగా మంచిగా మాట్లాడిన బెల్లం వేణు, ఆ తరువాత గట్టింగా బెదిరించడంతో కొంత ఇన్ స్పెక్టర్ సమత సీరియస్ అయ్యారు. మీ కిందా ప్యూన్ ను కాదని, నా ఉద్యోగం నేను చేసుకుంటున్నానని, నా ఉద్యోగం విషయంలో మీ జోక్యం అవసరం లేదని బెల్లంవేణుకు చూసించారు. దీంతో ఆగ్రహించిన బెల్లం వేణుగోపాల్ గట్టిగా మందలించడంతో దేవదాయ ఇన్ స్పెక్టర్ సమత కాల్వోడ్డులోని తమ ఆఫీస్ కు వచ్చి కన్నీంటిపర్వంతమైంది. అనంతరం వీడియోలు తనను బెల్లం వేణు బెదిరిస్తున్నారని, ఇలాంటి ఒత్తిడి అధికారులు పనిచేయలేకపోతున్నామని తెలిపారు. రూరల్ మండలం మారెమ్మ గుడి నూతన కమిటి ఎన్నిక నిర్వహణలోనోటిఫికేషన్ ను బహిరంగంగా నోటీసు బోర్డ్ లో అంటిస్తే బి ఆర్ ఎస్ నేతకు చెప్పలేదని , తనాను ఇష్టానుసారంగా తిడుతూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు గతంలో అనేక సార్లు బెదిరింపులు పాల్పడిన సరిగ్గా పట్టించుకోలేదని, ప్రతి సారి తనను ఇలా బెదిరిస్తున్నారని కన్నీరు మున్నీరు ఐయ్యారు. నా చావుకు కారణం బెల్లం వేణు అన్నట్లుగా వీడియోలో మాట్లాడిన అనంతరం మరి 30 వరకు ట్యాబిలెట్లు వేసుకుని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. దీంతో స్థానికులు తక్షణమే ఆమెను ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు తక్షణమే స్పందించి ఆమెకు మెరుగైన వైద్యాన్ని అందించారు. అయితే ఎలాంటి ప్రాణనష్టం లేదని, ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని అన్నారు.

**బీఆర్ఎస్ నేతపై మండిపడిన దేవదాయశాఖ ఉద్యోగులు**

బీఆర్ఎస్ నేత బెల్లం వేణు పై దేవదాయశాఖ ఉద్యోగులు మండిపడ్డారు. దేవాలయ కమిటీ విషయంలో ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా పాటిస్తామని, కానీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ ఉద్యోగులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవదాయశాఖా ఇన్ స్పెక్టర్ సమత ఆత్మహత్యయత్నానికి కారణమైన బెల్లం వేణును తక్షణమే అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**నన్ను కావాలనే బద్నాం చేస్తున్నారు : బెల్లం వేణు**

ఖమ్మం రూరల్ మండలంలోని మారెమ్మ దేవాలయ కమిటీ విషయంలో ఫోన్ చేసి, అమ్మా అంటూ సంబోదిస్తు మాట్లాడని, ఎక్కడ కూడా నా హద్దులను దాటి ప్రవర్తించలేదని ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు ఒక ప్రకటనలో తెలిపారు. నేను ఎప్పుడు ఎవర్ని ఇబ్బంది పెట్టలేదన్నారు. దేవాలయ కమిటీ గురించి అడిగితే బెదిరించినట్లా..? అని ప్రశ్నించారు. దేవదాయ శాఖ ఇన్ స్పెక్టర్ సమత పై సమగ్రంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దేవదాయశాఖ ఇన్ స్పెక్టర్ సమత ఆత్మహత్యయత్నం విషయంపై ఖమ్మం నగరంలోని త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యలకు పరిష్కారం.. సర్వసభ్య సమావేశం

నూగురు వెంకటాపురం/ఫిబ్రవరి 7/విజయం న్యూస్:

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడు చెరుకూరి సతీష్ కుమార్ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలల కొకసారి జరిగే సమావేశానికి మండలంలోని వివిధ శాఖల నుండి అధికారులు హాజరైనారు. సమావేశంలో వారు నివేదికలు చదివి వినిపించారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడంలోనూ, ఎల్లవేళలా వారికి అధికారులు అందుబాటులో ఉండాలని ప్రజా ప్రతినిధులందరూ విజ్ఞప్తి చేశారు. అటవీ హక్కుల చట్టం లోని ప్రామాణికాల ప్రకారంగానే అర్హులను గుర్తించాలని సర్పంచ్ కొర్సా నరసింహమూర్తి అన్నారు. పార్లమెంట్ చట్టానికి లోబడి మాత్రమే అధికారులు విధులను నిర్వర్తించడం సబబు అన్నారు. జడ్పిటిసి సభ్యురాలు పాయం రమణ, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల తహసిల్దార్ అంతి నాగరాజు, ఎంపీడీవో అద్దూరి బాబు, ఎంపీఓ హనుమంతరావు, వైద్యులు భవ్యశ్రీ,శ్రేష్ఠ, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.




### అధికారి యంత్రాంగంలో జవాబుదారీతనంతో

# మెలగాలి

(మొదటిపేజీ తరువాయి)

కోరిన సమాచారాన్ని, సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజులలో అందించాల్సిన బాధ్యత ఆయా శాఖల ప్రజా సమాచార అధికారులపై ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారితనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో ఇవ్వాలని, అలా సకాలంలో సమాచారం ఇవ్వని కారణంగా కమిషన్ నేరుగా ప్రజలు, ఆయా శాఖల పౌర సమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటుందున్నారు. ఆయా జిల్లాలకు సంబంధించిన కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని అందించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగుతుందని ఆయన తెలిపారు. సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల కాల వ్యవధిలో సమాచారం ఇవ్వని యెడల, మొదటి అప్పీల్ చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు. 30 రోజుల వ్యవధిలో సమాచారం ఇవ్వని క్రమంలో సెక్షన్ 19 (1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకుంటే మొదటి అప్పిలేట్ అధికారి సమాచారం విచారణ చేపట్టి ఇప్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మొదటి అప్పిలేట్ అథారిటి ఉండి, పరిష్కారం చేయని యెడల సెక్షన్ 19(3) ప్రకారం రాష్ట్ర సమాచార కమిషనర్ కి దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. పౌర సమాచార అధికారులు సెక్షన్ 4(1) బి ప్రకారం 17 అంశాలతో కూడిన సమాచారం కార్యాలయంలో ప్రదర్శించాలన్నారు. సెక్షన్ 4(1) బి నిర్వహణ వల్ల కార్యాలయ విధులు నిర్వహణ, కార్యాలయ సమగ్ర సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. సెక్షన్ 5 (1), 5 (2) ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 లో పౌర సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారిటీల పేర్లు, హెూదా, ఫోన్ నెంబర్ల వివరాలతో అమలు బోర్డులు ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ ప్రతి ఫైలుకు సంబంధించిన రికార్డు సరియైన పద్దతిలో నిర్వహించడం ద్వారా పరిష్కారం సులభతరమవుతుందని, ఇట్టి విషయంపై అన్ని శాఖల్లో అధికారులు, సిబ్బంది సమగ్ర విధానాన్ని అనుసరించాలన్నారు. ఈ ఆఫీసు విధానంలో ఫైలు నిర్వహణ ద్వారా సమగ్ర సమాచారం ఎప్పటికి అందుబాటులో ఉంటుందని, దీన్ని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసే అవకాశం ఉండబోదన్నారు. ప్రతి ఒక్కరు ఈ ఆఫీసు విధానంలో ఫైల్సు నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన విధులు, విధానాలు, సమగ్ర సమాచారాన్ని పబ్లిక్ పోర్టల్లో అప్లోడ్ చేయాలన్నారు.అవగాహనకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు బిజెపి పట్టణ ఉపాధ్యక్షురాలుగా గడ్డం ఝాన్సీ..



**మణుగూరు ఫిబ్రవరి 7( విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండలంలో గల భారతీయ జనతా పార్టీ మణు గూరుపట్టణఉపాధ్యక్షురాలుగా గడ్డం ఝాన్సీ నియమితులయ్యారు .

ఈ మేరకు ఈరోజు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ నుండి నియామక పత్రాన్ని ఆమె అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ ఉపాధ్యక్షులుగా ఒక దళిత మహిళకు అవకాశం ఇవ్వడం కేవలం భారతీయ జనతా పార్టీకే సాధ్యమని, బిజెపిలో మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ యావత్ భారతదేశం లోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి మణుగూరు పట్టణ ఉపాధ్యక్షురాలుగా నియమించినందుకు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ కు పినపాక నియోజకవర్గం కన్వీనర్ పున్నం బిక్షపతి. పట్టణ కార్యదర్శులు కట్ట నారాయణమూర్తి,. బిర రమేష్. , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు రవీంద్రనాథ్., గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మణుగూరు పట్టణంలో బిజెపి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో మహిళలను పార్టీ వైపు ఆకర్షితులయ్యే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

# ఏ సి డి విద్యుత్తు చార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలి

**మణుగూరు ఫిబ్రవరి 7( విజయం న్యూస్)**

ఎసిడి చార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ రంగానికి అదనపు భారం పడకుండా, ప్రజలకు ప్రజల గృహ అవసరాలకు అదనపు భారం లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మణుగూరు మండలంలో మంగళవారం ఏఈ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య హాజరై ఏ సి డి విద్యుత్ చార్జీలు తక్షణ%శీ% ఉపసంహరించుకోవాలని, వ్యవసాయానికి త్రీ ఫేస్ తో కూడిన నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని, దరఖాస్తుదారులందరికి విద్యుత్ మీటర్లు సరఫరా చేయాలని ,ప్రజలపై విద్యుత్ బారం లేకుండా చూడాలని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలని నాణ్యమైన విద్యుత్ అందజేయాలని పరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్ లక్ష్మీనారాయణ. మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్రావు,. జిల్లా సమితి సభ్యులు ఎస్ కే సర్వర్, అక్కి నరసింహారావు, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సొందే కుటుంబరావు, రామానుజవరం సర్పంచ్ బాడీస సతీష్,



ఎంపిటిసి పాయం లక్ష్మయ్య , మండల కార్యవర్గ సభ్యులు మంగి వీరయ్య ,పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ వి నాయుడు, తోట రమేష్ ,వార్డు మెంబర్ వజ్రా వెంకటేశ్వర్లు ,సాదిని సీతయ్య, ఆధర్ల రాములు, గుమస్తా సంఘం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మణుగూరు విద్యుత్ శాఖ ఏ ఈ వేణుగోపాలకు అందజేశారు.

## మణుగూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే 60 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి.



**మణుగూరు ఫిబ్రవరి 7 (విజయం న్యూస్)**

మణుగూరు మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికుల కు కాంగ్రెస్ పార్టీ, ఐ యన్ టి యు సి కలిసి మద్దతు తెలియజేసి మాట్లాడుతూ 60 జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలనీ పెండింగ్లో ఉన్న మూడు నెల ల జీతాలు వెంటనే ఇవ్వాలని,20 నెలల ఏరియల్స్ ఇచ్చేదాకా వీదుల్లోకి చేరేది లేదని కార్మికుల కు అండగా ఎలాంటి పోరాటానికి అయినా మీము సహకరిస్తాం అని తెలియ జేసీ ఇప్పటికైనా ప్రభుత్వం గొప్పలకు గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతూన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్పందించాలి పారష్కారం చూపాలి అని డిమాండ్ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో ఐ యన్ టి యు సీ అసంఘటీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ వీరబద్రం,మైనార్టీ మండల నాయకులు షేక్ లతీఫ్,ఐ యన్ టి యు సీ నాయకులు రాంబాబు,యువజనా నాయకులు గుండాల శివ, సొలం శివ కార్మికులు పల్లపు నాగేశ్వరరావు,ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు

# మా టీచర్లు మాకే కావాలి

**మా టీచర్ల బదిలీ దరఖాస్తును అనుమతించకండి**

**ఎమ్‌పిపియస్ సత్తుపల్లి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు.**





**సత్తుపల్లి విజయం న్యూస్**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సత్తుపల్లి పాత సెంటర్( ఓల్డ్ యుపిఎస్) నందు పనిచేస్తూ 8 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న సందర్భంగా తప్పనిసరి పరిస్థితులలో ప్రభుత్వ నిబంధనలననుసరించి దరఖాస్తు చేసుకున్న తోట చర్ల జయశ్రీ, పెద్దిబోయిన పవన్, పంతంగి నరసింహారావుల బదిలీ దరఖాస్తులను ఖమ్మం జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అనుమతించకుండా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మంగళవారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కరోనా సమయంలో దాదాపు 15 నెలలు పాఠశాలలో జూమ్ యాప్ ద్వారా ఆన్లైన్ తరగతులు నిర్వహించి, విద్యా సంవత్సరం నష్టపోకుండా భోధనాభ్యసన ప్రక్రియను నిర్వహించి, పిల్లల్లో విద్యా ప్రమాణాలని పెంపొందించారని, తరగతి వారీగా 5 తరగతి లకు ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ప్రతిరోజు విద్యార్థులకు హొంవర్క్ లను వాట్సాప్ గ్రూప్ ద్వారా తెలియజేసి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి, తప్పులను సరిచేసి, అనేక విలువైన సూచనలు అందిస్తున్నారని, పాఠశాల పనిగంటలు సాయంత్రం నాలుగు గంటల అనంతరం ఐదు గంటల వరకు ఒక పీరియడ్ అదనంగా నిర్వహిస్తూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై పాఠశాల ప్రాంగణంలోనే ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, ప్రతి 15 రోజులకు ఒకసారి పాఠ్యాంశాలకు సంబంధించిన వివిధ ప్రాజెక్టు వర్క్ లను ఇళ్ల వద్ద తయారు చేసుకుని, పాఠశాలకు తీసుకొచ్చే విధంగా శ్రద్ధ కనబరుస్తున్నారని, క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థుల హాజరు, నమోదు పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని, పాఠశాలలో హిందూ, క్రైస్తవ, ముస్లిం జాతీయ పండుగలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందిస్తున్నారని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు కుటుంబ సభ్యులు అనే వాతావరణం తీసుకువచ్చిన మా ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తప్పనిసరి పరిస్థితులలో బదిలీలకు దరఖాస్తు చేయడం మా మనసులను బాధించిందని కన్నీటి పర్యంతమై తెలియజేశారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకై ఈ ధర్నా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అనంతరం విద్యార్థులను తీసుకొని ప్లే కార్డులను చేత పట్టుకొని మా టీచర్లు మాకే కావాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ప్రదర్శనగా విద్యార్థుల తల్లిదండ్రులు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో, మండల విద్యా నోడల్ అధికారి కార్యాలయంలో మా టీచర్లను బదిలీ నుండి మినహాయించాలని వినతిపత్రం అందించారు. అనంతరం ఈ విషయాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకువెళ్లాలని పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ రఫీ, మల్లూరి రాజు, నాయకులు నరుకుల్ల శ్రీను, మందపాటి రవీందర్ రెడ్డి, అమరవరపు కృష్ణారావు లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్ ముబీనా , పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు నాగుల్ మీరా, అశ్రిఫూన్, అబ్దుల్లా, శిరీష, సుకూర్, ఆస్మా, షరీన్, సుమలత, మణికంఠ, కవిత, స్రవంతి, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బండి పార్థ సారథి రెడ్డి విరాళం 50 వేల రూపాయలు పాఠశాలకు అందజేత




విజయం న్యూస్ : ఇటీవల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఓల్డ్ యూపీఎస్ నందు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకర్త కీ.శే ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య , ఆధ్వర్యంలో విచ్చేసిన రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , పాఠశాల అభివృద్ధికి 50వేల రూపాయలు విరాళం ప్రకటించగా నేపథ్యంలో శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ,కి అందజేయవలసినదిగా 50 వేల రూపాయలు చెక్కును ఇచ్చినారు. శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య , అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నందున చెక్కును టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ రఫీ, కార్యదర్శి అంకమరాజు%ఓ% నాయకులు నరుకుల్ల శ్రీను, అమరవరపు కృష్ణారావు, మందపాటి రవీందర్ రెడ్డి , చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు చిత్తలూరు ప్రసాదు ,, పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ షేక్ మదీనా,కు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో అందజేశారు

## గోళ్లపాడు చానల్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి,07(విజయంన్యూస్):-**

నగరపాలక సంస్థ పరిధిలోని గట్టయ్య సెంటర్ వెజ్ నాన్-వెజ్ మార్కెట్, ప్రకాష్నగర్, రంగనాయకుల గుట్ట, గోళ్ళపాడు చానల్ ఆధునీకరణ పనులను మంగళవారం సాయంత్రంజిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పోలీసు కమీషనర్ విష్ణు. యస్. వారియర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ముగింపు పనులను పరిశీలించి. అధికారులకు గుత్తేదారులకు పలు సూచనలు ఆదేశాలు చేశారు. పనులను నిరంతరాయంగా చేపట్టి వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రారంభానికి సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, మున్సిపల్ ఇ.ఇ కృష్ణలాల్, అర్బన్ తహసిల్దర్ శైలజ,గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీని ఆదరించండి..ప్రయాణించండి

**నూగురు వెంకటాపురం/ఫిబ్రవరి 7/విజయం న్యూస్:-**

రోడ్డు రవాణా సంస్థ భద్రాచలం డిఎం నబీ, కంట్రోలర్ తోట సతీష్ ఆధ్వర్యంలో ఎండి సజ్జనార్ సూచనలతో ఏర్పాటు చేయబడిన ఆర్టీసీ కళాబృందం వారిచే వెంకటాపురం మండల కేంద్రంలో బస్సు ప్రయాణం సురక్షితమనే ప్రదర్శన నిర్వహించారు. ప్రజా రవాణా చైతన్య రథం ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ఆర్టీసీని ఆదరించండి.. ప్రయాణించండి అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కళాబృందం నాయకులు ఆర్.సాంబయ్య, శంకర్, వెంకటస్వామి,ఏల్ల స్వామి,రమేష్,కుమార్,శ్రీనివాస్, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి పేదవాడికి నాణ్యమైన ఉచిత విద్య

**-మంత్రి పువ్వాడ అజయ్**







(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ప్రతి పేదవాడికి నాణ్యమైన ఉచిత విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మనఊరు. మన బడి (మన బస్తీ - మన - బడి) క్రింద జిల్లాలో తొలి విడతలో 426 పాఠశాలలు ఎంపిక చేసి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. మంగళవారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో రూ. 8.76 లక్షలు, గణేశ్వరం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో రూ. 10.89 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం నూతన డెస్క్ లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు అందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మనఊరు - మన బడి (మన బస్తీ - మన బడి) ద్వారా నేడు గ్రామాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన అద్భుత పథకం అని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న పాఠశాలలను మూసివేసే పరిస్థితులు ఉన్న నాటి నుండి నేడు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ కొరకు స్థానిక ప్రజాప్రతినిధులను సిఫారసు కోరుతున్న పరిస్థితి నేడు వచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యా విధానంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి పాఠశాలలను పటిష్ట పరచి, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. సన్నబియ్యంతో భోజనం, ఉచిత యూనిఫాం ఇచ్చి మంచి వసతులతో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు కొనసాగింపుతో పాటు దశలవారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలిక వసతుల ఏర్పాటుకై మనఊరు - మన బడి (మన బస్తీ - మన బడి) రూపొందించబడిందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు 'మన బడి' పథకం క్రింద పాఠశాలలో ఆయా మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో ఎంపిక చేసిన 426 ప్రభుత్వ పాఠశాలల్లో 12 రకాల మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. మన ఊరు-మన బడి' పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో నీటి వసతితో కూడిన మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీరు, ఫర్నిచర్, పెయింటింగ్, మరమ్మతులు, గ్రీన్ చాక్ బోర్డులు, ప్రహరీలు, వంటగది, అదనపు తరగతి గదులు, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్, డిజిటల్ విద్య అమలుకు అవసరమైన పాఠశాలల్లో తగు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలని ప్రభుత్వ నిర్ణయించిందన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి కార్పొరేట్ కి మించి ఉచిత విద్యను అందిస్తామని వివరించారు.జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల పెంపుకు గుర్తించిన అన్ని పనులను మనఊరు మన బడి (మన బస్తీ - మన బడి) క్రింద పూర్తి చేసుకోవడంతో మంచి వాతావరణంలో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి మంచి ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర్ శర్మ, ఎమ్. పి. పి. మలోత్ గౌరి, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహక అధికారి వి. వి. అప్పారావు, అర్ అండ్ బి ఇ.ఇ. శ్యాంప్రసాద్, తహసీల్దార్ నరసింహారావు, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ, సర్పంచ్ లు శ్యామ్, నీలిమ, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రావు, సర్వర్ మియా, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**మన ఊరు .... మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**రఘునాథపాలెం** : ఫిబ్రవరి 7 రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో ప్రైమరి స్కూల్ ను మన ఊరు మన బడి కార్యక్రమాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు దాదాపు 20లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిచేసుకొని కార్పొరేటర్ స్కూల్స్ ను తలధన్నెల సుందరముగా క్వాలిటితో పాటు విద్యార్థులకు కావాల్సిన అన్నీ మౌలిక వసతలు కల్పించటం జరిగిందని మంత్రి పువ్వాడ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్ జిల్లావిద్యాధికారి,ఎంపీపీ భూక్యా గౌరీ,ఎంఈఓ,సర్పంచ్ దార శ్యామ్, హెచ్ఎంసి చైర్మన్ భూక్యా నవీన్ ప్రాథనోపాధ్యాలు సర్వర్ మియా ఉపసర్పంచ్ స్వాతి ఎంపీటీసీ ఉప్పెర్ల వణిజా రాణి సెక్రటరీ సుజాత ఏఎంసి డైరెక్టర్ పొట్లపల్లి రాజా,వార్డు సభ్యులు స్వప్న భవాని హైస్కూల్ హెచ్ఏఎంసి చైర్మన్ కూరాకుల నాగేశ్వరావు బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి నాగేశ్వరావు ఆత్మ డైరెక్టర్ ఐలా కాంతారావు ఐలా నర్సింహ ఉప్పెర్ల శేఖర్ రావు గుగ్గిళ ఉపేందర్ గుగ్గిళ సుధాకర్ రమేష్ మిక్కిలి రాజీవ్ నెలలా నాగేశ్వరావు నెలలా జయరాజు జంగిలి మహేష్ ఐలా సుధాకర్ కోటగిరి నాగేశ్వరావు అంగోతు రాందాస్ మేక నవీన్ రైతు సమన్వయ సమితి సభ్యులు మండల ప్రజాప్రతినిధులు అధికారులు బి.ఆర్.ఎస్ నాయకులు గ్రామ ప్రజలు అంగన్వాడీ ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష

**అంధత్వంలేని తెలంగాణ కోసం కంటి వెలుగు కార్యక్రమం కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ.**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం ఖమ్మం నగరం 44వ డివిజన్ భక్త రామదాస్ కళాక్షేత్రం నందు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. కంటి చూపు ఉంటేనే మన జీవితం ముందుకెళ్తుందని, అంధత్వంలేని తెలంగాణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, అన్నారు. కేంద్రాల్లో కంటి వెలుగు స్క్రీనింగ్ పరిక్షల నిర్వహణ అద్భుతంగా కొనసాగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి-సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. కంటి చూపు బాగుంటేనే మనం ఏ పని అయిన చేసుకోగలుగుతామని, గ్రామీణ ప్రాంతాల్లో కంటి పరీక్షలు చేసుకోవాలంటే పట్టణాలకు వెళ్ళాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు శ్రీకారం చుట్టారన్నారు. కంటి వెలుగు ఒక మంచి ప్రజా ప్రయోజిత కార్యక్రమమని ప్రజలు మరింతగా సద్వినియోగించుకోవలని కోరారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు మరియు ఏ ఇతర పథకాలు చేపట్టినా వంద శాతం అమలు చేసింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. ఇంత గొప్ప పథకాలని అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యాంగా ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించాలని మీ అందరిని కోరుతున్నానన్నారు. ప్రజా ప్రతినిధులు కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకి అవగాహన కల్పించి అధికారులని సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీ.పీ. గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసీ చైర్మన్ శ్వేత, సుడా ఛైర్మన్ విజయ్, కార్పొరేటర్ విజయ, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.



## అటవీ దరఖాస్తులు పునః పరిశీలన చేయాలి.

**ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగరాజు.**

నూగురు వెంకటాపురం/ఫిబ్రవరి 7/విజయం న్యూస్:-

అటవీ భూముల హక్కు పత్రాల కొరకు ఆదివాసులు సమర్పించుకున్న దరఖాస్తులలో తిరస్కరించబడిన వాటన్నింటినీ పునః పరిశీలన జరపాలని ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు వాసం నాగరాజు డిమాండ్ చేశారు. ఏఎన్ఎస్ కార్యకర్తలతో, పోడు భూముల రైతులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం ర్యాలీగా తరలివచ్చి ముట్టడించారు. మండల పరిషత్ అధ్యక్షులు చెరుకూరి సతీష్ కుమార్, జడ్పిటిసి పాయం రమణ, తహసిల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబులకు మెమోరాండం అందించారు. అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘిస్తూ తిరస్కరించబడ్డ వాటిని మరల పునరుద్ధరించే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఆదివాసులపై నిర్లక్ష్య ధోరణిని వీడాలన్నారు. లేకుంటే వాజేడు, వెంకటాపురం ఆదివాసులతో పోరు బాట పడతామని హెచ్చరించారు. జిల్లా నాయకులు పోలేపోయిన భార్గవ్, మండల అధ్యక్షుడు ముర్రం రాజేష్, ఏఎన్ఎస్ సైనికులు, ప్రజలు పాల్గొన్నారు.



vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# డబుల్ డెక్కర్ బస్సులు వచ్చేశాయ్..

**-సూపర్ స్టైలిష్ లుక్, ఓపెన్ టాప్ కూడా..**
**-ఏ ఏ రూట్లలో తిప్పలనే దానిపై త్వరలో స్పష్టత ఇవ్వనున్న ఆర్టీసి.**
**-హామిని నెరవేర్చిన మంత్రి పువ్వాడ.**
**-ప్రస్తుతం అందుబాటులోకి 10 బస్సులు..**




(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఎప్పుడెప్పుడు డబుల్ డెక్కర్ బస్సులు ఎక్కాలా అని ఎదురు చూస్తున్న హైదరాబాద్ నగరవాసుల ఎదురుచూపులకు తెరపడే సమయం ఆసన్నమైంది. నగర రహదారుల మీద పరుగులు పెట్టేందుకు డబుల్ డెక్కర్ బస్సులు వచ్చేశాయి. ఇవి త్వరలోనే హైదరాబాద్ నగర రోడ్లపై పరుగులు తీయనున్నాయి. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. కాగా.. సూపర్ స్టైలిష్‌గా ఉన్న ఈ బస్సుల ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

**హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్**

నగరానికి విచ్చేసిన డబుల్ డెక్కర్ బస్సులు త్వరలోనే నగర రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి.గతంలో ఒక ప్రయాణికుడు మంత్రి కేటీఆర్ కి ట్విట్టర్ ద్వారా నగరంలో డబుల్ డెక్కర్ బస్సులు ప్రవేశ పెడితే బావుంటుంది అని సూచన చేశారు. స్పందించిన మంత్రి కేటిఆర్ ఈ అంశాన్ని పరిశీలించాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి ట్యాగ్ చేశారు. ఇచ్చిన మాట మేరకు.. నగరానికి డబుల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సులను రవాణా శాఖ తీసుకొచ్చింది. ఇవి త్వరలోనే హైదరాబాద్ నగర రోడ్లపై పరుగులు తీయనున్నాయి. ఇక బస్సుల విషయానికొస్తే.. ఎలక్ట్రిక్ ఇంజిన్‌తో ఈ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని ఇప్పటికే టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ చెప్పిన విషయం విదితమే.. అయితే.. అందులో 10 డబుల్



డెక్కర్ బస్సులుంటాయని ముందు నుంచే చెప్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ డబుల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సులను నగరానికి తీసుకొచ్చారు.

**ఓపెన్ టాప్, స్టైల్‌లో టాప్ క్లాస్...**

బస్సులు నీలం రంగులో చూస్తూంటేనే ఎప్పుడెప్పుడు ఎక్కి.. అందులో ప్రయాణం ఆస్వాధించాలన్న కుతూహలం కలిగేలా స్టైలిష్‌గా ఉన్నాయి. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎలక్ట్రిక్ బస్సుల మాదిరిగానే.. కింది భాగంలో సీటింగ్ ఉండగా ఇందులో పైన కూడా అదనంగా సీటింగ్ ఉంది. పెద్ద పెద్ద అద్దాలతో ఎంతో హుందాగా.. ఉన్న ఈ బస్సులు అమెరికా లాంటి దేశాల్లో తిరిగే బస్సులను తలపిస్తున్నాయి. అయితే.. కొన్ని బస్సులకు ఓపెన్ టాప్ కూడా ఉంది. నగరంలో ప్రముఖ ప్రాంతాల మధ్య పరుగులు తీయనున్న ఈ డబుల్ డెక్కర్ బస్సుల్లో ప్రయాణించే వాళ్లు తమ జర్నీతో పాటు హైదరాబాద్ అందాలను ఆస్వాధించేలా బస్సులకు ఓపెన్ టాప్ ఇవ్వటం విశేషం. ఏ ఏ రూట్లలో ప్రయాణిస్తున్నాయన్న వివరాలు ప్రదర్శించేలా పెద్దగా డిస్‌ప్లే కూడా ఉండనున్నాయి.కాగా.. ఈ బస్సులు హైదరాబాద్‌కు చేరుకున్నట్టు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ట్విట్టర్ ద్వారా నగరవాసులతో పంచుకున్నారు. గతంలో మంత్రి కేటీఆర్‌కి ఇచ్చిన హామీ మేరకు డబుల్ డెక్కర్ బస్సులు హైదరాబాద్ చేరుకున్నాయని త్వరలోనే ఈ బస్సులు నగర రహదారులపై పరుగులు తీయనున్నాయని చెప్పుకొచ్చారు. ఏ ఏ రూట్లలో టిప్పాలనే అంశంపై ఇప్పటికీ సంస్థ అధికారులు ఒక అంచనాకు వచ్చరని, పార్టీ స్థాయిలో బస్సులు అందుబాటులో కి వచ్చాక పూర్తి వివరాలను సంస్థ ప్రకటించనుంది. ఇక ఈ బస్సుల ఫొటోలు చూసిన నెటిజన్లు.. తెగ షేర్లు చేస్తున్నారు. బస్సు చూస్తుంటే.. ఎప్పుడెప్పుడు ఎక్కి ప్రయాణం చేస్తామా అని వెయిట్ చేస్తున్నామంటూ కామెంట్లు పెడుతున్నారు.

## అల్ మేవా జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ.



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఆల్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా క్యాలెండర్ ను వి డి ఓస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల భాగస్వామ్యంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతుందని, ఉద్యోగులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్ మేవా జిల్లా జనరల్ సెక్రటరీ షైక్ మదర్ సాహెబ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జమీరుద్దీన్, గౌరవ అధ్యక్షులు షైక్ నయీమ్, అడ్వైసర్ ఎండి సలీం, కోశాధికారి చాంద్ పాషా, అడిషనల్ జనరల్ సెక్రటరీ షైక్ ఖాదర్ బాబా, ఒమెన్ సెక్రటరీ ఎం డి ఫర్జానా, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సాదిక్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ షైక్ మొయినుద్దీన్, ఐ టి సెక్రెటరీ ఎం డి ఖలీల్, ఎం డి జాకీర్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సయ్యద్ అలీ, షైక్ మదర్, షైక్ యాకుబ్, షైక్ ఖలీలుద్దీన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణి

(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్)

శ్రీ బాలాజీ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి సహకారంతో నేలకొండపల్లి ప్రభుత్వ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులుకు 10వ తరగతి పరీక్షలు కొద్దీ రోజులు ఉండటం వల్లన విద్యార్థులకు శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ ఎన్.వి సూర్యప్రకష్ విద్యార్థులకు రానున్న పరీక్షలో ఒత్తిడి తాగించుట కోరకు జ్ఞాపకాశక్తి పెంచుకోవటానికి కొరకు విద్యర్థులకు మెలుకువలు నేర్పించటం జరిగింది..10వ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్ 70మంది విద్యార్థులకు శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ద్వారా నేలకొండపల్లి ఎస్ఐ.స్రవంతి రెడ్డి ద్వారా పంపిణి చేశారు. ఆ సంస్థ ఎస్ఐకి సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ గ్రూప్స్ మార్కెటింగ్ డైరెక్టర్ సోమనబోయిన సాయికిరణ్ కుమార్, జెర్రీపోతుల అంజనీ, సోమనబోయిన వెంకన్న, బత్తుల పండు, రేపకుల సైదులు, సాయి,నవీన్ పాల్గొన్నారు..



# తుమ్మల మాట... 'త'న్నీరు మూట

**-సీతారామ ప్రాజెక్ట్ కు నిధుల ధార-పాలేరు కు గోదావరి జల ధార**
**-లోడిగ వెంకన్నయాదవ్. సామాజిక వెత్త.పాలేరు**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఉమ్మడి ఖమ్మంజిల్లా కు 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు 3 లక్షల ఎకరాల స్థిరీకరణ తో వెరసి 10 లక్షల ఎకరాల్లో గోదావరి నీటిని పొలాల్లోకి మళ్ళించడానికి 15,000 వేల కోట్ల అంచనా ఖర్చు తో సీతారామప్రాజెక్ట్ ను తుమ్మల పట్టుబట్టి సాధించి కేసీఆర్ తో శంకుస్థాపన చేయించారు. తెలుగుదేశం పార్టీ నుండి ఆనాటి టిఆర్ఎస్ పార్టీ లోకి తుమ్మల చేరే ప్రయత్నం జరిగినప్పుడు ముందు గా తుమ్మల నీకు ఏమి కావాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అడిగినప్పుడు నా ఏకైక కల,లక్ష్యం సీతారామాప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మంజిల్లా లో 10 లక్షల ఎకరాలకు నీటిని అందించి నారైతు మొహం లో ఆర్థిక చిరునవ్వు లు చూడటమే తప్ప నాకెలాంటి లాభాపేక్ష లేదని నా కల నెరవేరిననాడు నా రైతుల సుఖ సంతోషాలతో ఉండటం చూసి నా రాజకీయ జీవితాన్ని ముగిస్తానంటు నిర్మోహమాటంగా కేసిఆర్ కు తుమ్మల చెప్పిన విషయం బహిరంగ సత్యం. తుమ్మలమాటకు విలువనుఇచ్చి,నిజాయితీగా అంగీకరించి నీకోసం నేను అడిగితే నువ్వు ప్రజలకోసం అడుగుతున్నావు కాబట్టి ఆరునూరైనా నీ లక్ష్యం నెరవేరుస్తాను మీరు పార్టీలో చేరండి అని తుమ్మలను టీఆరెస్ లోకి ఆహ్వానించి సీతారామప్రాజెక్ట్ కు అంకురార్పణ చేసిన విషయం విధితమే. పాలేరుకు నీటిని తీసుకురావడం సీతారామప్రాజెక్ట్ ధీర్ఘకాలికపని కాబట్టి తక్షణమే పాలేరు రైతులకు నీటిని అందించే ప్రణాళికలు రచించమని కోరగా భక్తరామదాసు



ప్రాజెక్టును మంత్రి గా ప్రాజెక్టు పనులు ఉరకలు పెట్టించి పాలేరు రైతాంగానికి సాగు నీటిని అందించడంలో తమ్మల సఫలీకృతం అయ్యారు. తుమ్మల పనితీరును అభినందించిన ముఖ్యమంత్రి సీతారామప్రాజెక్ట్ పనులను వేగవంతం భాత్యను అప్పగించారు. పనులు ఉరకలు వేస్తు పనులపురోగ అభివృద్దిలో ఉన్నతరుణంలో ఊహించని పరిణామాలతో తుమ్మల పాలేరు లో ఓటమి చెందడం సీతారామప్రాజెక్ట్ నత్తనడకన పడింది. కేసీఆర్ తుమ్మల ప్రాధాన్యతను గుర్తించిన ప్రతిసారి సీతారామప్రాజెక్ట్ పనులగురించి తుమ్మల గుర్తుచేశారు. ఇటీవల పొంగులేటి పార్టీ వీడుతుండటం అంశం తెరపైకి వచ్చిన తర్వాత ఖమ్మంజిల్లా లో తుమ్మల ప్రాధాన్యత గుర్తించి మంత్రి తన్నీరు హరీష్ రావు గారు స్వయంగా తుమ్మల ఇంటికి వెళ్ళి పార్టీ కి మీ అవసరం అని అడిగి న వేళ్ళ ప్రదానం గా తుమ్మల సీతారామప్రాజెక్ట్ ప్రస్తానం తీసుకు వచ్చారు. అంతేకాదు టిఆర్ యస్ నుండి బీఆర్ యస్ గా పార్టీ రూపాంతరం చెంది ఖమ్మం లో మొదటిగా బహిరంగ సభ పెట్టే సందర్భంగా సభ సక్సెస్ చేసే సందర్భంగా యావత్ పార్టీ యంత్రాంగం తుమ్మల ఇంటికి వెళ్ళిన సందర్భంగా తన మనోగతం హరీష్ కి వివరించారు. ఖచ్చితంగా ఈ ఆర్థిక సంవత్సరం లో సీతారామ ప్రాజెక్టును



పూర్తి చేసే భాద్యత తో ప్రభుత్వం ఉంది అన్న కేసీఆర్ గారి మాట హరీష్ గారి నోట తుమ్మలకు చేరవేసినట్టు గా తెలుస్తోంది. దీనిలో భాగంగానే 2023-24 బడ్జెట్లో 963 కోట్లు ప్రత్యేకంగా కేటాయించి గోదావరి జలాలు సీతారామప్రాజెక్ట్ ద్వారా పాలేరు కు తెప్పించి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగు నీరు ఈ సంవత్సరం అందిస్తాము అని అసెంబ్లీలో ఆర్థికమంత్రి హరీష్ రావు ప్రస్తావించారు. ఈ అంశంపై తుమ్మల నాగేశ్వరరావు గారు ఎంతో సంతోషం వెలుబుచ్చారు.

తన చిరకాల కోరిక సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు గోదావరి జలాలతో పాలేరు ప్రజల పాదాలు కడుగుతా అన్నమాట నిలబెట్టుకోటానికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చి పెద్దమొత్తం లో సాగునీటి నిదులు కేటాయించడం శుభపరిణామం గా తుమ్మల తన ఆకాంక్ష కు అంకురార్పణే సీతారామాప్రాజెక్టు అని తుమ్మల ప్రగాఢ విశ్వాసం తో ఉన్నారు. అన్నమాటలో చెప్పిన దానిలో తన మాటలో విశ్వసనీయతలో ఏమాత్రం అతిశయోక్తి లేదని ప్రజలు విశ్వశిస్తున్నారు.

# జర్నలిస్టులకు వెలుగులు నింపిన సీఎం కేసీఆర్

**మాట నిలుపుకున్న మంత్రి పువ్వాడ**
**సీఎం కెసిఆర్.. మంత్రి పువ్వాడ చిత్రపటాలకు**
**జర్నలిస్టుల పాలాభిషేకం**
**ఖమ్మంలో జర్నలిస్టుల హర్షాతిరేకాలు**

ఖమ్మం ఫిబ్రవరి 7(విజయంన్యూస్):

అనేక దశాబ్దాల ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కలలను సహకారం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు లు ఖమ్మం జర్నలిస్టులకు వెలుగులు నింపే విధంగా ఇండ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టులకు మొదటి దశ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు ఈనెల10 న లేదా 14న మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ చేయనున్న నేపథ్యంలో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ టీయుడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మంత్రి తన్నీరు హరీష్ రావు చిత్రపటాలకు ఘనంగా పాలభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీని తూచా తప్పకుండా మాట నిలబెట్టుకున్న నాయకుడు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అని అన్నారు. జర్నలిస్టులు అనేక ఏళ్లుగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, వాళ్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం కేసీఆర్ ను ఒప్పించి ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ చేత స్పష్టమైన హామీని ఇప్పించడంలో మంత్రి పువ్వాడ




అజయ్ కుమార్ సఫలీకృతులు అయ్యారని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సాగద్యంలో ఎవ్వరికి అనేక దఫాలుగా మంత్రులను, ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను, అధికారులను కలిసి వినత పత్రాల రూపంలో అభ్యర్థించడం జరిగిందని, వివిధ రూపాలలో తలపెట్టిన ఉద్యమాల ఫలితంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కడం అభినందనీయమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని అన్నారు. జర్నలిస్టుల కళ్ళల్లో వెలుగులు నింపిన సర్కార్ కు రుణపడి ఉంటామఅన్నారు. పాలాభిషేకం కార్యక్రమం ఉత్సాహపరితంగా ఆనందోత్సవాల నడుమ కొనసాగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కోరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యల్లమందల జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా, జిల్లా, నగర నాయకులు పానకాలరావు, వల్లూరి సంతోష్, జక్కుల వెంకటరమణ, ఆర్ కె, తిరుపతి రావు, రోసి రెడ్డి, వెంకటరెడ్డి, రంజాన్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు బిగ్ షాక్

**వైరా మండలంలో ఆ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా.**
**పొంగులేటితోనే మా పయనమంటూ**
**స్పష్టం చేసిన రాజీనామ చేసిన నేతలు**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

బీఆర్ఎస్ పార్టీ కి మరో పెద్ద షాక్ తగిలింది. ఒక వైపు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దూసుకపోతుండగా, మరో వైపు ఆయనతో పాటు పార్టీని వీడుతున్న ముఖ్యనాయకులను సస్పెండ్ చేస్తుండటంతో కొందరు నాయకులు స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. అందులో భాగంగానే పొంగులేటి వెంటే మా ప్రయాణం అంటూ వైరా మండలంలోని గరికపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ శాఖకు చెందిన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సొసైటీ డైరెక్టర్లు ,మాజీ ఎంపీటీసీలు, నీటి సంఘం అధ్యక్షులతో సహా గ్రామానికి చెందిన పెద్దలు టిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో పొంగులేటి వెంట మా ప్రయాణం కొనసాగిస్తామని, బొర్రా రాజశేఖర్ సారథ్యంలో పొంగులేటి తీసుకుని నిర్ణయానికి కట్టుబడి వారి వెంటే ప్రయాణం కొనసాగిస్తామని ఆయన అడుగుజాడల్లో నడుస్తామని బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.




రాజీనామా చేసిన వారిలో మాజీ సొసైటీ చైర్మన్ శీలం సురేందర్ రెడ్డి, గరికపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు రేమల్లి గాంధీ, మాజీ ఎంపీటీసీ శీలం ఆదినారాయణ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్కిరెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ నీటి సంఘం డైరెక్టర్ శీలం శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యుడు గడిపుడి రామకృష్ణ గ్రామ ఉపాధ్యక్షుడు జోనబోయిన వలరాజు, గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడు శీలం వేణుగోపాల్ రెడ్డి, రేమల్లె రవికుమార్, రేమల్లె చంద్రశేఖర్, వేమిరెడ్డి శివరామకృష్ణారెడ్డి, సంగీతపు అనిల్, సంగీతపు నరసింహారావు, గ్రామ మహిళా అధ్యక్షురాలు శీలం విజయలక్ష్మి గ్రామ పెద్దలు ఐలూరి కృష్ణారెడ్డి, మాగుంట వెంకటస్వామి, తేళ్లూరి విజయరావ్, గోసుపల్లి కొండ, మల్లెల శ్రీనివాసరావు, పతంగి రమేష్, జిడుగు సైదులు, గుండ్ల సత్యం తదితరులు రాజీనామా చేసి రానున్న రోజులలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట నడుస్తామని ఆయన తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఆయనతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

# చింతల చెరువు కు భక్త రామదాసు ద్వారా నీరు అందించాలి

**ఎమ్మెల్యే కందాళ కు రైతు సంఘం నాయకులు వినతి...**
**సానుకూల స్పందించిన ఎమ్మెల్యే..**

(కూసుమంచి-విజయంన్యూస్)

మండలంలోని పోచారం గ్రామంలో భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా చింతలచెరువు కు నీళ్లు అందించాలని రైతు సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ... భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని పోచారం గ్రామంలో చింతల చెరువు కు సాధ్యమైనంత త్వరగా నీరు అందించి చెరువు ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరు అందించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజు ,మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత్ రావు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చీరలరాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, మండల నాయకులు కర్ణ బాబు, పోచారం సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి ఆర్. వెంకటయ్య, రంగన్న తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**-ఘనంగా మహా కావడి ఉత్సవం-తరలివచ్చిన భక్తులు**





ఏన్కూరు, ఫిబ్రవరి 7 (విజయం న్యూస్)

ఏన్కూర్ మండలం బురద రాఘవాపురం గ్రామంలోని కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శ్రీ పంచనాభ చక్రధర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుంచే స్వామివారి మూలవిరాట్ కు వేద పండితులతో పంచామృతాభిషేకం, మేళ తాళాలు, కోలాట నృత్యాలు, వేద పండితుల మంత్ర చరణల మధ్య స్వామి వారి మహా కావడి ఉత్సవం స్వామి వారి ఊరేగింపు ఉత్సవమూర్తుల ఆలయ ప్రవేశం కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం కన్నుల పండుగగా స్వామివారి కళ్యాణ మహోత్సవ జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణప్రియ, ఉపసర్పంచ్ రవి, ప్రముఖులు సీతారామయ్య, శ్రీనివాసరావు, రామారావు, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, పరిసరాల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ దంసలాపురం లో శ్రీ తిరుపతమ్మ - గోపయ్య స్వామి వార్ల కల్యాణ మహోత్సవం దేవస్థాన వ్యవస్థాపకులు కీ"శే కణతాల అచ్చయ్య స్వామి వారి కుమారుడు కణతాల నరసింహారావు ఆధ్వర్యంలో ఎంతో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖా పువ్వాడ అజయ్ కుమార్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ విచ్చేసి కల్యాణ మహోత్సవం లో పాల్గొని తిరుపతమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి పురోహితుల నుండి ఆశీర్వాద తీసుకున్నారు. ఈ కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఖమ్మం నగరం మరియు చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కల్యాణం తిలకించారు. విచ్చేసిన భక్తులకు దాతల సహకారం తో దేవస్థాన నిర్వాహకులు అన్నదానం పెద్ద ఎత్తున్న నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, బండారు నర్సయ్య, పొన్నం పుల్లయ్య, మండదపు బ్రహ్మారెడ్డి, మందడపు ప్రసాద రెడ్డి, సత్యాల మధు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.